# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పండిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 121 పేజీలు - 06 వెల - 02/- మంగళవారం 25 మార్చి 2025




## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలు

- •సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- •సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా

వివరాలు 2లో



## మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా%ొ%? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, గాంధీని వ్యతిరేకించే మీరు గాంధీ స్మృతివనంకి నిధులు ఇస్తారా లేదా..? తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు. హైదరాబాద్‌కి

వివరాలు 2లో

## పల్లెల్లో పడేకేసిన పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక



కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం

వివరాలు 2లో



## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు.

వివరాలు 2లో

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి





## ఆచరణ సాధ్యమైన హామీలు ఇవ్వండి

- ☛ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా..?
- ☛అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను

వివరాలు 2లో

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఫలితాలు**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

### - సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి24:** అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది.



# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన అంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమని తెలిపారు. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు, వారికి పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నామని వెల్లడించారు. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? అని ప్రశ్నించారు. ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా ..? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదని సూటిగా ప్రశ్నించారు. సిఎం ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన అని అన్నారు. అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు. ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వంను బదనం చేయడం తగదని బిజెఎల్పీ మహేశ్వరరెడ్డిపై మంత్రి పొన్నం మండిపడ్డారు.

## పల్లెల్లో పడకేసిన పాలన

(మొదటి పేజీ తరువాయి)

లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆచరణ సాధ్యమైన హామీలు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబందించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

## పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

## ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

**- అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి : హరీశ్‌రావు**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లూ హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

- ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.



## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

## హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీ రామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోద య్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

## కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

**- బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

**- పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్**

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి24:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

## గుర్తు చేస్తేనే గాని కానరాని డ్రైనేజీ పరిశుభ్రత




**అక్షర వేదం/మంథని:** సూరయ్య పల్లి గ్రామం ఎస్సీ కాలనీ డ్రైనేజ్ కాలువలు మట్టి చెత్త లాంటి వ్యర్థాలతో, నిండిపోవడం ద్వారా నీళ్లు కాల్వలో నుండి దుర్వాసన రావడం వంటి అనారోగ్య సమస్యల్ని కి అడ్డగా ఉంది. ఆరు ఏడు నెలలుగా ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు తీయడం లేదని కాలనీవాసులు చెప్తున్నారు. గ్రామ సంబంధిత అధికారులకి ఇది గుర్తు రావడం లేదేమో సమస్యగా అనిపించడం లేదేమో, గ్రామపంచాయతీ లక్షల బడ్జెట్ని ఖర్చుకి చూపిస్తున్నారు. తప్ప పనులేమీ కనబడట్లేదు ఇలాగే ఉంటే పై అధికారులు సంప్రదించాల్సింది ఉంటదని కాలనీవాసులు తెలియజేశారు.

## ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఆవిష్కరించిన 'సెంచురీ మ్యాట్రెస్'



**హైదరాబాద్, మార్చి 24 (అక్షర వేదం) :** 35 ఏళ్లకు పైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్న భారత దేశపు స్లీప్ స్పెషలిస్ట్, సెంచరీ మ్యాట్రెస్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మంగళం రోడ్‌లో అత్యాధునిక ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించిందని సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త స్టోర్‌ను సెంచరీ మ్యాట్రెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలాని, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్, ఫౌండేషన్ చైర్మన్ ప్రణీత్ పెనుమడు, టిటిడి ఎంపి కో-ఆప్-బ్యాంక్ అధ్యక్షుడు ఆర్.కిషోర్ కుమార్ తదితరులు ప్రారంభించారు. ఈ స్టోర్ సాంకేతికత యొక్క విలక్షణమైన కలయిక, నిపుణుల మార్గదర్శకత్వంతో సమగ్ర అనుభవాన్ని అందిస్తుందన్నారు. కస్టమర్‌లు వారి అవసరాలకు అనుగుణంగా పరిపూర్ణమైన మ్యాట్రెస్‌ను పొందడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు.

## చారిత్రాత్మక ప్రదేశాలకు కేంద్ర నిధులు కేటాయించాలి

**- దళితుల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక నిధులు ప్రకటించాలి.. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**అక్షర వేదం/పెద్దపల్లి: మార్చి 24 :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన, వ్యవస్థాపితంగా బహిష్కరించబడిన దళితుల గళంగా పార్లమెంట్‌లో గంభీరంగా మాట్లాడారు. "సబ్‌కా వికాస్"అని చెప్పిన ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి అని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది,మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదుభారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం ?1,65,000 కోట్లు ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారు. మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదు?ఎంపీ గడ్డం వంశీకృష్ణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలి.ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలి.తెలంగాణ దేశ జీడీపీ లో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని ఎంపీ కేంద్రాన్ని నిలదీశారు.ప్రధాన డిమాండ్లు: బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి,శబరిమలై కి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కనెక్షన్లు కల్పించాలి,పెద్దపల్లిలో బీపీవో కేంద్రం ఏర్పాటు చేయాలి, ధర్మపురి, రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి, ళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలి, పెద్దపల్లి ,మంచిర్యాల లలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి. ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలంగాణకు, ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలి అని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం, సమగ్ర అభివృద్ధి జరగాలి. ఇది నిజమైన వికాస్ కావాలి అని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటా: మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:మార్చి 24 :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ బస్సు యాత్రలో భాగంగా మంథనిలో ఏప్రిల్ 21న హైదరాబాద్ లో జరిగే ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ ఉద్దేశించి 33 జిల్లాలలో పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా మంథని పెట్రోల్ బంక్ చౌక్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యేఏ దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల పోరం నాయకులు, నాయకురాల్లు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మంత్రిని శ్రీధర్ బాబును కోరగా దానికి నేను ఉన్నాను, మీ హామీలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యను త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు, గుండేటి ఐలయ్య యాదవ్, పోతు జ్యోతి రెడ్డి, నూనె రాజేశం ముదిరాజ్, పాటోళ్ళ సురేందర్ రెడ్డి, జానకి రెడ్డి, సురేందర్, మంథని విజయ్ కుమార్, గోగుల రాజిరెడ్డి, తోడేటి శంకర్ గౌడ్, దొబ్బెట చంద్రకళ, లలితా ఠాగూర్, సీతక్క,అనుముల కళావతి, మంద భాస్కర్, దామ సదయ్య, తదితర నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## నైపుణ్య శిక్షణ కోర్సుల మెటీరియల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/వనపర్తి :** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు తన సొంత నిధులతో నియోజకవర్గంలోని మహిళలకు గృహిణులకు మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం శిక్షణా కేంద్రం లో బ్యూటీషన్, కంప్యూటర్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ లలో ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు. నవరత్నాలు శిక్షణా కేంద్రం లో వివిధ కోర్సుల యందు 240 మంది శిక్షణ పొందుతున్నారు. బ్యూటీషన్ కంప్యూటర్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్స్ ను ఈరోజు ఎమ్మెల్యే శిక్షణార్థులకు నవరత్నాలు శిక్షణా కేంద్రం లో అందజేశారు. . ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళీమోహన్, శ్రీరామ జయరామ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని బెక్కెరి రామిరెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, , నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, ఇంచార్జీ నిజలింగప్ప , తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని అరెస్ట్ చేయాలని దిష్టిబొమ్మ దగ్నం చేసిన లిబంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్



**అక్షర వేదం/వనపర్తి:** ఈరోజు వనపర్తి జిల్లా అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని దిష్టిబొమ్మ దగ్నం చేసినలి గిరిజన నాయకులుహస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్ పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది ఈ కేసు లో సుధీర్ రెడ్డి అరెస్టు చేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ గిరిజన సంఘ వెంకటేష్ నాయక్ మల్లేష్ నాయక్ సంతోష్ నాయక్ మహేష్ నాయక్ రాకేష్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లో సుధీర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని అరెస్టు చేయకపోతే త్వరలో వేలాది మందితో డిజిపి ఆఫీస్ ముట్టడిస్తామని అదేవిధంగా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, నేషనల్ మహిళా కమిషన్ కు ఆశ్రయిస్తామని తెలియజేశారు.

## కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమీషనర్

**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ :మార్చి 24:** మంచిర్యాల జోన్ లోని మావోయిస్టు ప్రభావిత కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలు, సరిహద్దు ప్రాంతాలు, గతంలో జరిగిన సంఘటనలు, ఈ ప్రాంతం గ్రామలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి, వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ప్రాంతం లోని సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి, వారి కదలికలు అధికారులను, సీనియర్ సిబ్బంది అడిగి తెలుసు కున్నారు. సిబ్బంది విధుల్లో ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్ ఐ బి ఇన్స్పెక్టర్ కర్ణాకర్, చెన్నూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ ఐ శ్యామ్ పటేల్ ఉన్నారు.



## పదోన్నతి పొందిన ఏఎస్ఐలను అభినంధించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్: మార్చి 24:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించి, ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

**● అధికారులు..కార్మికులు కలిస్తేనే సంస్థ మనుగడ.. జనక్ ప్రసాద్**



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 24:** రామగుండం1 జిడికె-5 గనిలో సోమవారం ఐఎన్టియుసి ఎరియా ఉపాధ్యక్షులు కచ్చకాయల సదానందం, గని ఫిట్ సెక్రటరీ ఎల్ ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీ టి అంజయ్య ఆధ్వర్యంలో గేటు మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి హాజరై మాట్లాడారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఐఎన్టియుసి పనిచెస్తుందని, అలాగే 6గ్యారంటీలను అమలు చేసే బాధ్యత యూనియన్ తీసుకుంటుందని అన్నారు. కార్మికుల సొంతింటి పథకం, అలవెన్స్ లపై విధించే ఇన్కంటాక్స్ ను యాజమాన్యంచే త్వరలో మాట్లాడి మాఫీ చేయిస్తామని అన్నారు. కొన్ని సంఘాల దుష్ప్రచారం నమ్మవద్దని మహిళా సోదరీమణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఒసిపి5 యాజమాన్యం ఒంటెద్దు పోకడలను సహించే ప్రసక్తి ఉండదని వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొంటామని ఇంకా తదితర సమస్యలపై కార్మికులకు ఏ కష్టం వచ్చినా పరిష్కరించే బాధ్యత యూనియన్ పరంగా తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు త్వరలోనే హై పవర్ కమిటీ వేతనాలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దాసు, జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ యాదవ్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతర బోయిన సమ్మయ్య యాదవ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ ,గండ్ర దామోదర్ రావు, జనగామ శ్రీనివాస్ గౌడ్, కైలాసకోటి శ్రీనివాస్ , సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ లు మంద రమేష్, పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్‌లో రాచాల యుగంధర్ గౌడ్



**అక్షర వేదం/వనపర్తి:** వనపర్తి జిల్లా ఏదుల మండలంలో కనీస సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఉదయం ఏదులకు చేరుకున్న రాచాలకు మాజీ సర్పంచ్ మశన్న ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో కలిసి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నడక కొనసాగించారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలో 164 మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు మాత్రం రెండే ఉండటంతో...శిధిలావస్థలో ఉన్న భవనాల్లోనే విద్యను అభ్యసిస్తున్నారన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరితగతిన నూతన భవనాలను నిర్మించడంతో పాటు ఒక బోర్ వేయించి, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు.స్థానికంగా గతంలో ఉన్న బస్సు షెల్టర్ రోడ్డు విస్తరణలో పోవడంతో ప్రస్తుతం ప్రయాణికులకు షెల్టర్ లేకుండా పోయిందని, కావున ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బస్టాండ్ నిర్మించాలన్నారు.తమకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రస్తుతం చిన్నంబావి ఫీడర్ నుంచి విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, అక్కడి నుంచి కాకుండా చెన్నారం లేదా వనపర్తి ఫీడరుకు కలపాలని, అదే విధంగా రాజాపూర్ మరియు మాచుపల్లి నుండి ఏదుల మండల కేంద్రానికి బిటి రోడ్డు సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర సమస్యలపై మాజీ సర్పంచ్, తదితరులు రాచాలకు వినతి పత్రం అందజేశారు.గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, మిషన్ భగీరథ నీరు వారానికోసారి కూడా రాకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు రాచాలతో మొరపెట్టుకున్నారు.దీనిపై స్పందించిన రాచాల ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసినా అధికారుల సరైన ప్రణాళిక లేని కారణంగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, తాగునీటి కోసం ప్రత్యేక శాఖ ఉన్న కూడా అధికారుల పట్టింపేది అని మండిపడ్డారు.తమ దృష్టికి వచ్చిన సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, బీసీ పొలిటికల్ జెఎసి మండల అధ్యక్షుడు గువ్వల హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, పరశురాం, జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు గుర్రం రాఘవేందర్, కొత్తకోట పట్టణ కొత్తకోట అధ్యక్షుడు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, శ్రీరంగపురం అధ్యక్షుడు నాగరాజు, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూళ్లకు కంప్యూటర్లు



**అక్షర వేదం ప్రతినిధి కమాన్ పూర్:** 50 మందికి పైగా విద్యార్థులున్న ప్రభుత్వ ప్రాథమిక స్కూళ్లకు 5 చొప్పున కంప్యూటర్లు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 1 నాటికి వీటిని స్కూళ్లలో ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈనెల 15 నుంచి ప్రయోగాత్మకంగా 513 స్కూళ్లలో AI టూల్స్ను వినియోగిస్తూ ఇంగ్లిష్, మ్యాథ్స్ పాఠాలను బోధిస్తున్నారు. 25-26 విద్యా సంవత్సరంలో మరిన్ని స్కూళ్లలో దీనిని అమలు చేయనున్నారు.

# రాజ్యాధికారం వైపు యాదవులు ఉద్యమించాలి

**● అఖిల భారత యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



హైదరాబాద్, మార్చి 24 (అక్షర వేదం) : యాదవులు రాజ్యాధికారం వైపు ఉద్యమించాలని, విద్య, ఉదోగ్య, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని అఖిల భారత యాదవ సేవా వ్యవస్థాపక అధ్యక్షుడు, బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ప్రతి గ్రామంలో యాదవులకు 100 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. కోయిల్కొండ మండలం కొత్లాబాద్ గ్రామంలో యాదవుల కులదైవమైన శ్రీశ్రీ మల్లన్న స్వామి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో నీతి నిజాయితీకి మారుపేరు అయిన జాతి యాదవ్ జాతి, యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. యాదవ జాతిని అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకోవడం జరుగుతుందన్నారు. యాదవుల అభివృద్ధి కొరకు పాటుపడటం లేదని, రాజ్యాధికారం కొరకు యాదవుల ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారంగా అవకాశం కల్పించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. అర్థ సంచార జాతులుగా ఉన్నటువంటి యాదవులకు పిల్లలకు గతంలో ఉన్నటువంటి ఎస్.ఎన్.టీ(సెమీ నోమడిక్ ట్రైబ్స్) అర్థసంచర జాతుల రిజర్వేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దాదాపుగా రాష్ట్రంలో 10 వేలకు పైగా గొర్రెల కాపరుల సంఘాలు ఏర్పాటు చేసుకోనీ ప్రత్యక్షంగా రాష్ట్రంలో 10 లక్షల యాదవ్ కుటుంబాలు గొర్రెల పెంపక మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. గొర్రెలకు ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక గొర్రెలు రోగాల బారినబడి చనిపోయి యాదవ కుటుంబాలకు ఆర్థికంగా నష్టం చేకూరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంబడే 100 శాతం ఇన్సూరెన్స్ ని ఉచితంగా కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గొర్లకు మేత లేకపోవడం వల్ల వివిధ ప్రాంతాలకు వలసలుగా వెళ్లడం జరుగుతుందన్నారు. వలసల నివారణ చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో యాదవ కుటుంబాలకు వంద ఎకరాలను ప్రభుత్వ భూములను కేటాయించి అక్కడే షెడ్లను నిర్మాణం ఏర్పాటుచేసి గొర్లకు గడ్డి నీరు కల్పించాలన్నారు. ఉత్పత్తి చేసిన గొర్లను విక్రయించుకోవడానికి ప్రభుత్వమే నేరుగా మార్కెట్ యార్డుల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. దళారుల బారి నుంచి యాదవ కుటుంబాలను కాపాడాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల ఎక్స్ గ్రెషియాను ప్రకటించాలన్నారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో రాష్ట్ర రాజధాని నడిబొడ్డులో లక్ష మంది యాదవులతో బహిరంగ సభను ఏర్పాటు చేసి యాదవులకు జరిగిన అన్యాయం పైన ఉద్యమిస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి యాదవుడు సమస్యలను పరిష్కరించుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువసేన అధ్యక్షులు బోయిన్ మహేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అంకం గోపాల్ యాదవ్, గోల్కొండ మండల అధ్యక్షులు సంగినేనిపల్లి భీమన్న యాదవ్, అంకెల చిన్నప్ప యాదవ్, ఆశ్చర్య పూర్ ఆంజనేయులు యాదవ్, కోత్లబడ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ బాబు యాదవ్, ఏజీ మల్లేష్ యాదవ్, కృష్ణ యాదవ్, రాహుల్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రవీందర్ యాదవ్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి యాదవులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయిజకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**● భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



అక్షర వేదం/అలంపూర్/అయిజ: అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం గత పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా అయిజ పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సోదరుడు మల్లు రవి ని గెలిపిస్తే అయిజ పట్టణానికి విద్యాసంస్థలు మరియు వసతి గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీని ఇప్పటివరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కానీ ఎంపీ.మల్లు రవి కాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కానీ ఎక్కడ అమలుకు ప్రయత్నాలు చేయలేదని అర్థమవుతుంది అయిజ పట్టణంలో విద్యాసంస్థలు మరియు బాలుర పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కళాశాల వసతి గృహం ఏర్పాటయితే సుమారు ఒక 500 మంది కాలేజీ విద్యార్థులు అయిజ పట్టణంలోని ఉండి చదువుకునే అవకాశం ఏర్పడుతుంది. అలాగే బాలికలకు కూడా పోస్టుమెట్రిక్ హాస్టల్ కళాశాల వసతి గృహం ఏర్పాటు చేసినట్లయితే 1. బాల్య వివాహాలు తగ్గుతాయి 2. ఆడపిల్లలు చదువుకునే అవకాశాలు పెరుగుతాయి ఒకసారి ఆలోచించండి అన్న విద్యా దానం మహాదానం ఒక వెయ్యి మంది విద్యార్థులు విద్యార్థినులు చదువుకుంటే ఒకవెయ్యి పేదకుటుంబాలు బాగుపడతాయి అయిజ పట్టణ ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు మండల బీజేపీ అధ్యక్షులు గోపాల కృష్ణ నాయకులు వెంకటేష్ యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రతీప్ స్వామి నాగరాజు గడిగే రఘు లక్ష్మణ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# అయిజ మండలం తూముకుంట గ్రామం నుండి హాస్టల్ వార్డెన్‌గా ఉద్యోగం సాధించిన శేషన్నను ఘనంగా సన్మానం



అక్షర వేదం/అలంపూర్/అయిజ: అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తూముకుంట గ్రామం 2000-2001 పదవ తరగతి మిత్ర బృందం సన్మానించడం జరిగింది శరణమ్మ భర్త సవారన్నా మూడవ కుమారుడు శేషన్న హాస్టల్ వార్డెన్ గా ఉద్యోగం సాధించిన శుభ సందర్భంగా గ్రామంలోని వారి నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఒక మారుమూల గ్రామంలో మెరిసిన దళిత ఆణిముత్యం కుమారుడిని ప్రభుత్వ ఉద్యోగం సాధించేవరకు చదివించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు డి.సురేష్ చంటి సురేష్ వెంకటేష్ పాతూరు ఆంజనేయులు దయాల్ ప్రవీణ్ రమేష్ నాగరాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య సేవారత్న జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న లయన్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 24 (అక్షర వేదం) : ప్రముఖ వైద్యులు, లయన్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి వైద్య సేవా రత్న జాతీయ స్థాయి పురస్కారం ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా అంకున్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి సుందరయ్య కళానిలయం మెయిన్ హాల్లో సర్వేజనా సుఖినోభవంతు 8వ వార్షికోత్సవం, ఉగాది అవార్డుల ప్రధాన ఉత్సవం సందర్భంగా సర్వేజనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఈ.సూర్యనారాయణ మాస్టర్, ఎస్.సూర్యతేజ సుబ్రాంత్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డికి వైద్య సేవ రత్న పురస్కారాన్ని హైకోర్టు రిటైర్ జడ్జ్, రాష్ట్ర మానవ హక్కుల కమిషనర్ జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డిని ప్రముఖులు మండలి కృష్ణారెడ్డి, దైవజ్ఞశర్మ, లయన్ డాక్టర్ ఎస్సీ భారతి, లయన్ నైనా దేవి, లయన్ పి.ఉమా శంకర్ రెడ్డి, పెంటపాటి కృష్ణాది శేషు, డాక్టర్ కె.యాదయ్య గౌడ్, లయన్ పి.ఆది రెడ్డి, లయన్ డాక్టర్ ఎస్.కోటేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మణికంఠ నగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

**● ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ సింగరెడ్డి పద్మారెడ్డి ● మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్.**



అక్షరవేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి మార్చి 24: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి, ఐదవ డివిజన్ మాజి కార్పోరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ విశ్వం గుప్త తదితరులు పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని, కాలనీలో ఎలాంటి నేరాలు అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, కాలనీవాసులు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ముఖ్య అతిథులు అన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ గౌడ్,అడ్వైజర్లు బ్రహ్మచారి,వెంకటేశ్వర్లు,నరసింహ నాయక్, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జయప్రకాశ్‌కు ఉత్తమ అవార్డ్ అందజేసిన డి.ఎం.హెచ్.ఓ.డాక్టర్ సిద్దప్ప



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి.సూపర్ వైజర్ ఆర్ జయప్రకాశ్ కు జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ఎస్.కె.సిద్దప్ప ఉత్తమ అవార్డును అందజేశారు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమంలో జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డును ప్రశంస పత్రము ను అందజేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప మాట్లాడుతూ రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జయప్రకాశ్ చాలా మంచిగా ప్రజలకు విధులు నిర్వహించారని టీ.బీ.పట్ల ప్రజలకు అవగాహనా కల్పించడంలో విశేషకృషి చేశారని టీ.బీ.రోగులకు సకాలంలో టీ.బీ మందులను అందించి టీ.బీ నివారణకు కృషి చేశారని జయప్రకాశ్ ను కొనియాడారు అందుకే ఉత్తమ అవార్డును అందించామని ఆయన అన్నారు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీ.బీ.సూపర్ వైజర్ జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు హెల్త్ సూపర్ వైజర్ హెలెన్ హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్ స్టాఫ్ నర్సులు ఏ.ఎన్.ఎమ్ లు ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# మిట్టదొడ్డి గ్రామం దగ్గర శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అన్నదానం మెడిషన్ పంపిణీ కార్యక్రమం

అక్షర వేదం/గద్వాల/గట్టు: గట్టు మండలం గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని మిట్టదొడ్డి గ్రామ మృత్యుంజయ సహస్ర లింగ శివాలయం దగ్గర సనాతన ధర్మ సేవా సంస్థ 21-3-2025 నుండి 25-3-2025 మిట్టదొడ్డి శివాలయం సనాతన ధర్మ సేవా సంస్థ వారు శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే వాళ్లకు గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ అన్నదాన కార్యక్రమం రాయచూర్ జిల్లా కురిడి వారి సహకారంతో జరుగుతోంది ఈ కార్యక్రమంలో కర్నాటక మహారాష్ట్ర నుండి శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులు అన్నదానం స్వీకరించి అక్కడ కొనసాగుతున్న వైద్య శిబిరంలో మందులు తీసుకొని అక్కడ చెట్ల కింద విశ్రాంతి తీసుకుని అన్నదానం నిర్వాహకులను ఆశీర్వాదించి బయలు దేరుతున్నారు అలాగే రాయచూరు కర్నూలు శ్రీశైలం కు బయలుదేరే ప్రభుత్వం ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే యాత్రికులు కూడా అక్కడ అగి అన్నదానం స్వీకరించి బయలుదేరుతున్నారు ఈ కార్యక్రమంలో మిట్టదొడ్డి గ్రామ ప్రజలు మరియు పెద్దలు అలాగే మిట్టదొడ్డి చుట్టుపక్కల గ్రామస్తులు కూడా పాల్గొని విజయవంతం చేస్తున్నవారు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు అన్నదాన కార్యక్రమం మొదలు కావడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కరువు నిండు గర్భిణీలు అవస్థల పాలు పట్టించుకునే నాథుడు లేడు



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ విభాగం అంటేనేంట్ వర్డ్ కనీస వసతులు కరెంటు లైటింగ్ బాత్రూం ఫ్యాన్లు లేక ఉక్కపోతతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతూన్నారు ఫ్యాన్లు లేని కారణంగా ఉక్కపోత తాళలేక గర్భిణీ స్త్రీలకు తమ ఇంటి దగ్గర నుంచి ఫ్యాన్లు తెచ్చుకునే పరిస్థితి చాలా ఇబ్బందులకు గురవుతు న్నారు మరుగుదొడ్లు కూడా లేక పక్క వార్డులకు రాత్రిపూట పోవడానికి ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వ పెద్దలు గుర్తించి తక్షణమే ఆ వార్డులో ఫ్యాన్లు రిపేర్ చేయించాలని మరుగుదొడ్లు కూడా క్లీన్ చేపించాలని గాజుల కృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



అక్షర వేదం/మరిపెడ: మహబూబాబాద్ జిల్లాడోర్నకల్ నియోజకవర్గం లొని మరిపెడ పట్టణంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లొని సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు మాకుల తండాలో సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అప్సర్ రవి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బానోతు చిన్న భూక్యా అమృ నాయక్ ప్రమోద్ ఇస్లాత్ విరోజి నాయక్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లబ్ధిదారురాలైన లావుడియా కళ్యాణికి 20వేల రూపాయలు చెక్కుని అందించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరికి కృషిచేసిన ఎమ్మెల్యే కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజలకు జవాబు దారీగా పోలీస్‌లు పనిచేయాలి: జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు



అక్షర వేదం/జోగులాంబ గద్వాల: గద్వాల ప్రజలకు పోలీస్ అధికారులు సిబ్బంది జవాబుదారీగా ఉంటూ బాధ్యతా తో పనిచేయాలని జిల్లా ఎస్పీ.టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 10మంది ఆర్జీ దారుల నుంచి డి.ఎస్పి మోగిలయ్య గద్వాల్ అలంపూర్ మరియు శాంతినగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో ఫిర్యాదులు స్వీకరించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పోలీస్ స్టేషన్ ఎస్సై లతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి జవాబుదారీగా ఉంటూ న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయుత: యువ నాయకుడు మాలే నరేష్ గౌడ్

అక్షర వేదం/మిడ్జిల్: మిడ్జిల్ మండలం ల్ పది రోజుల క్రితం వేముల గ్రామానికి చెందిన రేవల్లి చంద్రయ్య ప్రమాదవశత్తు మరణించడం జరిగింది. మరియు కొప్పుల పోచమ్మ అనారోగ్యంతో మరణించినారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ మాలే లక్ష్మీదేవి తనయుడు మాలే నరేష్ గౌడ్ మృతుల కుటుంబ సభ్యులకు 7500 రూపాయల ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా ఆదుకుంటానని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించినారు. ఈ కార్యక్రమంలో వల్లూరి నాగరాజు కోడిగంటి ఆంజనేయులు పరశురాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాలల పరిరక్షణ సంక్షేమంపై సమావేశం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా మార్చి 24 జిల్లా కేంద్రంలోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ మరియు సంక్షేమం పైన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎం.సీ.పీ.సీ.సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎం.పీ.డీ.ఓ.ఉమాదేవి మాట్లాడుతూ బాలలు అందరూ శ్వేతాయుత వాతావరణంలో పెరగాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల మండల అధికారులు గ్రామస్థాయి అధికారుల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు అలానే ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు మహిళా సమాఖ్య వారు అవగాహన కల్పించాలని సూచించారు అలాగే పాఠశాల సిబ్బంది కూడా పేరెంట్స్ మీటింగ్స్ లో కూడా బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలియజేయాలి అలాగే క్రమం తప్పకుండా పాఠశాల కు పిల్లలు హాజరు అయ్యేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు అలాగే సంబంధిత అధికారులు అందరూ కూడా గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరిన పిల్లలను మళ్లీ పాఠశాల మానివేయకుండా చూసుకోవాలని కోరారు ఎండలు ఎక్కువగా ఉన్నందున పిల్లలు ఎండవాడ కొట్టకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు మరియు పిల్లలచేత పనులను చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం డీ.సీ.పీ.ఓ.నరసింహ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతంగా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని అన్నారు బాలలపై ఏవిధమైన వేధింపులు అకృత్యాలు హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అని అన్నారు మరియు బాల్య వివాహాలు బాల కార్మికులు మరియు బాలలపై జరిగే శారీరక మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.పీ.వో.చంద్రకళ ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్ ఏ.ఎస్.ఐ.వెంకటేష్ గౌడ్ మెడికల్ ఆఫీసర్ మోహన్ కృష్ణ ఏ.పీ.ఎం.పారిజాత ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీతమ్మ లేబర్ ఆఫీస్ సిబ్బంది మోహిన్ పాషా చైల్డ్ లైన్ శివలీల ఎం.ఈ.ఓ.ఆఫీస్ సిబ్బంది శ్రీనివాసులు మహిళా సంఘం అధ్యక్షురాలు సంతోష స్వచ్ఛంద సంస్థ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ జయలక్ష్మి నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు ఏం ఒరిగింది లేదన్నారు



**అక్షర వేదం/అలంపూర్:** రెండు లక్షలకు పైగా రుణమాఫీ చేతగాని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు ఎన్నికల సమయంలో ఒక్కొక్కరికి రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు కుటుంబం మొత్తానికి రెండు లక్షలు రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన ఈ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓటమి పాలవుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను చూస్తే చాలా బాధ వేస్తుందన్నారు అలంపూర్ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతో మంది ప్రాణాలు పోతున్నా కూడా ఇటు ఎమ్మెల్యే కానీ అటువైపు మాజీ ఎమ్మెల్యే కానీ పట్టించుకోవడం లేదన్నారు అసెంబ్లీలో కూడా ఎమ్మెల్యే వంద పడకల ఆసుపత్రి ప్రారంభం గురించి నోరు మెదపలేదు మరోవైపు మాజీ ఎమ్మెల్యే కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికి మాత్రమే పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుల హయాంలో అక్రమ ఇసుక మట్టి దందాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం అక్రమ ఇసుక మట్టి మాఫియాను అరికట్టాలని ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా స్థానికంగా ఉండే లీడర్లు మాత్రం వీటిని ప్రోత్సహిస్తూనే ఉన్నారు ఎమ్మెల్సీ మాటలు విని ఎమ్మెల్యేను గెలిపించుకున్న ప్రజలకు ఏం ఒరిగిందని ప్రశ్నించారు ఇప్పటికైనా ఆలంపూర్ నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని దేశంలో రాష్ట్రంలో ఒకే జెండా ఎగరాలని అది భారతీయ జనతా పార్టీ జెండా తెలంగాణలో ఎగరాలని బిజెపి ద్వారానే దేశ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బోయ నాగరాజు మాజీ అధ్యక్షుడు నరసింహులు ఓ.బీ.సీ మోర్చా అధ్యక్షుడు మండల అయ్య రాజు బూతు అధ్యక్షుడు రంగస్వామి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్య

**అక్షర వేదం/మంథని:**పోడు భూముల సమస్యగురించి అసెంబ్లీలో మాట్లాడిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుఎండాకాలం వచ్చిందంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోడు భూముల రైతులకు మల్లోక భయాందోళన మొదలవుతుంది.గత 50 సంవత్సరాల నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూములు సాగు చేసుకుంటున్నారు.ఫారెస్ట్ అధికారులు ఊర్ల మీద పడి పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఇప్పుడు పత్తి కట్టె తీసే సమయానికి ఫారెస్ట్ అధికారులు కందకాలు తవ్వుతున్నారు.దీని వలన పోడు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.గత 10 సంవత్సరాలు చాలా ఇబ్బందులకు గురై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించితే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ఒరవడిని కొనసాగుతుంది.రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మధ్యల జాయింట్ సర్వే నిర్వహించక, మా భూములు అంటే మా భూములు అని లాక్కుంటున్నారు.కావున ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం మీద మంత్రి చొరవ తీసుకోవాలి.పోలీసులు మరచిపోయిన థర్డ్ డిగ్రీని ఫారెస్ట్ అధికారులు పోడు రైతులపై ఉపయోగించడం చాలా దారుణం.వందలాది టేకు చెట్లను స్మగ్లర్లు నరికి తీసుకెళ్తుంటే కనీసం వారి మీద చర్యలు తీసుకోవడం లేదుపోడు రైతులను ఇంతగా ఇబ్బందులకు గురి చేస్తుంటే సీనియర్ ఫారెస్ట్ అధికారులు కనీసం మందలించని పాపాన పోలేదు.సీనియర్ ఫారెస్ట్ అధికారులు హైదరాబాద్ లో ఉంటూ ఫీల్డ్ కు పోవడం లేదు.సిర్పూర్ నియోజకవర్గంలోని కర్జెల్లి రేంజ్ లో 600 టేకు చెట్లు నరికితే DFO,PCCFకి ఫిర్యాదు చేస్తే ఒక్కరి మీద యాక్షన్ తీసుకున్న పాపాన పోలేదు. ఫారెస్ట్ అధికారులు ఒక మాఫియా లాగా నడిపిస్తున్నారు కావున దీనిని అరికట్టాలి.గతంలో 40 సంవత్సరాల క్రితం వేసిన బీటీ రోడ్డుకు ఇప్పుడు రినవల్ చేద్దామంటే ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారు. బోరింగ్లు, కరెంట్, సీసీ రోడ్లు వేయనియకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారు.మాది వెనకబడిన నెట్టవేయబడిన ప్రాంతం కాబట్టి మంత్రి పోడు భూములకు స్పష్టమైన హామీ ఇచ్చి రైతులను ఆదుకోవాలి.



# 26న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోండి

- ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు



**అక్షర వేదం/మరిపెడ:** ఈనెల మార్చి 26న, తానంచర్ల గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలల ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు గత వారం రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితొ క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలొ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 26న, బుధవారం రోజున స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రెగ్యులర్ గా వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పెట్ల సతీష్ , అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో వరల్డ్ టి.బి.డే మార్చ్ 24 ర్యాలీ

- జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులంబ గద్వాల జిల్లా మార్చి 24 జిల్లా కేంద్రం గద్వాలలో సోమవారం వరల్డ్ టి.బి.డే మార్చ్ 24 ర్యాలీని విజయవంతం నిర్వహించారు వరల్డ్ టీ.బీ.డే సందర్భంగా కృష్ణవేణి చౌక్ నందు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఎస్.కే సిద్ధప్ప చేతుల మీదుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ర్యాలీని కృష్ణవేణి చౌక్ నుండి పాత బస్టాండ్ వరకు వైద్య సిబ్బంది మరియు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మనందరి పంతం టీ.బి.అంతం అని నినాదాలు ఇస్తూ ప్రజలకు టీ.బీ.వ్యాధి నిర్మూలన గురించి అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీని పాత బస్టాండ్ వరకు కొనసాగించారు తదనంతరం పాత బస్టాండ్ సర్కిల్ లో టీ.బీ.వ్యాధిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి వైద్య సిబ్బంది మరియు నర్సింగ్ కాలేజీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు తదనంతరం టీ.బీ వ్యాధి తగ్గించడంలో కృషి చేసిన వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందజేశారు మరియు టీ.బీ.వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ మరియు ఆర్.ఎమ్.ఓ .జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు సూపర్వైజర్లు అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది టీ.బీ.ఎస్టి.ఎస్.సూపర్వైజర్లు నర్సింగ్ కాలేజ్ స్టాఫ్ మరియు నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిజలో ఉన్న కోనో కార్పస్ విషపు చెట్లను తొలగించమని మున్సిపల్ కమిషనర్‌కి విన్నవించిన వాకర్స్




**అక్షర వేదం/అలంపూర్/అయిజ:** వాకర్స్ అసోసియేషన్ అయిజ మండల కేంద్రంలో ఉన్న కోనో కార్పస్ విషపు చెట్ల వలన చాలా ప్రమాదకరం ఊపిరితిత్తుల వ్యాధులు అస్తమా లాంటి భయంకరమైన వ్యాధులు వస్తాయని పర్యావరణవేత్తలు సూచిస్తున్న విషయం అందరికీ తెలిసిందే గతంలో పచ్చదనం కోసం పర్యావరణం కోసం ఆ మొక్కలను అయిజ మండలంలోని రోడ్ల వెంట వెంచర్లలో ఈ చెట్లను నాటడం జరిగింది ఈ చెట్లనుంచి వచ్చే వాయువు ప్రమాదకరంగా ఉంటుందని వీటిని వెంటనే తొలగించవలసిందిగా పట్టణంలోని వాకర్స్ మరియు పట్టణ ప్రజలు అఖిలపక్ష కమిటీ నాయకులు నేడు స్థానిక కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఏప్రిల్ నెలలో పూర్తిగా తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాగర దొడ్డి వెంకట రాములు ఎస్పీ హనుమంతు వాగ్ గడ్డ విష్ణు వర్ధన్ రెడ్డి వీర శేఖర్ శెట్టి చరణ్ రెడ్డి తిరుపతి నేష కొండా నాగర్ దొడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దారుణమైన ధాడి దండన



**అక్షర వేదం/హనంకొండ:**హిందూ యువకుడు జాబ్ విషయంలో ముస్లిం అమ్మాయి కి సహాయం చేసే విషయంలో మాట్లాడినందుకు, అతి కిరాతకంగా దాడి చేసిన గుండాలు.యువకుడిని హనుమకొండ చౌరస్తాలో సుమారు 3 గంటలకు కిడ్నాప్ చేసి అలంకార్, జాన్ పీరీల, లేబర్ కాలనీ, గ్రీన్ బావాచి వెనకాల గల పురాతన భవనంలో 30 మంది కర్రలతో, ఇనుప పైపుతో, యువకుడి ప్యాంటు బెల్టుతో అతి దారుణంగా రక్తం వచ్చే విధంగా కొట్టడం జరిగింది. ఇంకొకసారి ఎవ్వరైనా ముస్లిం అమ్మాయితో హిందూ మాట్లాడితే చంపేస్తామని బెదిరించారు. వరంగల్ మహానగరంలో ఒక 30 మందితో



ముస్లిం గ్రూప్ ఏర్పడి హిందూ యువకులను టార్గెట్ చేసి ప్రతిరోజు కిరాతకంగా కొడుతున్నారని గుండాలపై వరంగల్ పోలీస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తు%శీ%న్నారు.లేకుంటే విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సి పి ఆఫీస్ ముందు నిరసన ప్రదర్శన తెలియజేయడం,జరుగుతుంది అన్నారు.



## మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు మహిళలు సాధికారత సాధించాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని మరియు వారి యొక్క చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ కోర్సుల మెటీరియల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/మహబూబ్నగర్ ప్రతినిధి:**మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యాలయం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గంలోని మహిళలకు గృహిణులకు మహబూబ్ నగర్ ఫస్ట్-నవరత్నాలు కార్యాలయం శిక్షణా కేంద్రం లో బ్యూటీషన్, కంప్యూటర్ ఫ్యాషన్ డిజైనింగ్ లలో ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు. నవరత్నాలు శిక్షణా కేంద్రం లో వివిధ కోర్సుల యందు 240 మంది శిక్షణ పొందుతున్నారు. బ్యూటీషన్ కంప్యూటర్ మరియు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్స్ ను ఎమ్మెల్యే శిక్షణార్థులకు నవరత్నాలు శిక్షణా కేంద్రం లో అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మురళీమోహన్, శ్రీరామ జయరామ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని బెక్కెరి రామిరెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, , నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, ఇంచార్జీ నిజలింగప్ప , తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టకు భక్తులు తరలిరండి: ఖని గౌడ సంఘం నాయకులు

**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 24:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత గౌడ కులస్తుల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయము ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టాపన పలు పూజా కార్యక్రమాలు ఏప్రిల్ 2నుండి 4వరకు తిరిగి ఏప్రిల్ 20 నుండి 23 వరకు పోచమ్మ బోనాలు ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం, అమ్మవారికి బోనాలు నిర్వహించనున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు బాలసాని స్వామిగౌడ్, మెరుగు హనుమంత్ గౌడ్ పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని గౌడ కులస్తుల తో పాటు కులాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, ఆశీస్సులు పొందాలని కోరారు.ముక్కెర రాజయ్య, కోట రవి, వంగ శ్రీనివాస్, ఆరెల్లి పోషం, జనగామ శ్రీనివాస్, నాగభూషణం, తోడేటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న మంత్రి



**అక్షర వేదం/మంథని:** మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతూ, పాలనలో తనదైన ముద్ర వేసుకుంటూ,ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలు దేశాలలో విదేశీ పర్యటనలు చేస్తూ,తెలంగాణకు ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకువస్తూ,రోల్ మాడల్ గా నిలుస్తున్నాడు.ప్రతిపక్షాలు అవగాహన లేని విమర్శలు చేసినా ఈ ప్రాంత అభివృద్ధితో వారికి సమాధానం ఇస్తూ మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు వేల కోట్లతో నిధులను తీసుకువచ్చి పలు మండలాల్లో,పట్టణాల్లో పారిశుద్ధ్యంలో భాగంగా డ్రైనేజీలు,సిసి రోడ్లు పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయి. గోదావరి నదిపై నిర్మించే వంతెన నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులతో చర్చించి మార్గం సుగుమం చేసి తనదైన ముద్ర వేసుకున్నాడు.నూట ఇరవై ఐదు కోట్లతో నిర్మించబోయే వంతెన నిర్మాణానికి పనులు కొనసాగుతున్నాయి..

